సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 13 మే 2024 పేజీలు 11

# నేడు పోలింగ్‌కు

# సర్వం సిద్ధం



## ప్రజాస్వామ్య బలోపేతానికి యువ ఓటర్లు తరలివచ్చి పోలింగ్‌లో పాల్గొనాలి

- 1944 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్
- సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో భారీ బందోబస్తు ఏర్పాటు
- ఏన్నికలను ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి
- ఆర్ఓ అనుదీప్ దురిశెట్టి





సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ః ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు యువ ఓటర్లు తమ కుటుంబ సభ్యులతోకల్సి పెద్ద ఏత్తున పోలింగ్‌లో పాల్గొనాలని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని చార్మినార్, యాకుత్‌పురా, గోషామహల్, మలక్‌పేట్, కార్వాన్ అసెంబ్లీ సెగ్మెంట్ల డి.ఆర్.సి. కేంద్రాలను ఆయన సందర్శించి, అక్కడనున్న ఈ.వి.ఎం. డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన డి.ఆర్.సి. కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను అధికారులను అడిగితెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మే,13వ తేదిన జరిగే పోలింగ్‌ను ఏంతో పకడ్బందిగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని, పోలింగ్ అధికారులు, సిబ్బంది ఏలక్షన్ కమీషన్ నియమ నిబంధనల ప్రకారం పనిచేయాలని ఆయన సూచించారు. పోలింగ్ ప్రక్రియ పూర్తిఅయ్యేవరకు ఏన్నికల అధికార,సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని,ఏలాంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వవద్దని ఆయన చెప్పారు. ఏమైనా సమస్యలు ఏదురైతే తన దృష్టికి తీసుకురావాలని, పటిష్టమైన పోలీస్ బందోబస్తుమధ్య ఈ.వి.ఎం.లను పోలింగ్ కేంద్రాలకు తరలిస్తున్నట్లు,పోలింగ్ పూర్తిఅయిన తర్వాత అదేవిధంగా జాగ్రత్తగా సంబంధిత స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించడం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్య బలోపేతానికి యువ ఓటర్లు తమ కుటుంబ సభ్యులతోసహా పోలింగ్‌లో పాల్గొనాలని ఆయన కోరారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని 1944 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేయడం జరుగుతుందని,ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు,విద్యుత్,టాయిలెట్,షామియానలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 30 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నందున ఒక పోలింగ్ కేంద్రానికి రెండు బి.యు.లు చొప్పున 4862 బ్యాలెట్ యూనిట్లు,2427 కంట్రోల్ యూనిట్,2720 వి.వి. ప్యాట్లను అందజేయడం జరిగిందన్నారు. ఓటర్ ఇన్ఫెక్షన్ స్లీప్‌లు ఓటర్లకు అందజేయడం జరిగిందని,ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లకోసం 203 సెక్టోరల్ ఆఫీసర్లను నియమించడం జరుగుతుందన్నారు. ఏక్కడైనా ఈ.వి.ఎం.లు మొరాయిస్తే,వెంటనే రిప్లేస్ చేయడం జరుగుతుందని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వెబ్ కాస్టింగ్ చేయడం జరుగుతుందన్నారు. సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర బలగాలను నియమించడం జరిగిందని,ఏన్నికలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని,ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఒక్కరూ సోమవారం జరుగనున్న పోలింగ్‌లో పాల్గొని తమ విలువైన ఓటు హక్కును పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నియోజకవర్గం జనరల్ అబ్జర్వర్ పి.ఐ. శ్రీవిద్య,ఏ.ఆర్.ఓ. లు,పి.ఓ.లు,ఏ.పి.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.

- కుటుంబాలతో తరలుతున్న వైనం
- కిక్కిరిసిన బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు
- యధేచ్ఛగా దోచుకుంటున్న ట్రావెల్స్
- చెక్ పోస్టుల వద్ద వాహనాల భారీ క్యూ
- చీమల దండుగా మారిన ఏపీ రహదారులు
- బోసిపోయిన భాగ్యనగరం

# ఓటు కోసం సొంతూరికి పయనం





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్; సాధారణంగా సంక్రాంతి పండుగ నాడు ఈ పరిస్థితి ఉంటుంది. ఇప్పుడు ఓట్ల పండుగ దానిని అధిగమించింది. గతంలో ఏ ఎన్నికలలోనూ ఓటర్లు ఇంతలా కదలి రాలేదని పరిశీలకులు అంటున్నారు. హైదరా బాద్ విజయవాడ. రహదారులన్నీ శనివారం వాహనాల తో నిండిపోయాయి. ఎంజీఎం ఆస్ స్టేషన్ ప్రయాణికులతో నిండిపోయింది. విజయవాడతో పాటు ఏపీకి వెళ్లే బస్సులన్నీ స్టాండింగ్‌తో వెళ్తు న్నా యి.మహా నగరం ఖాళీ అవుతోంది. లోక్ సభ ఎన్నికలలో ఓటు వేసేందుకు నగరవాసులు చాలా మంది సొంతూళ్లకు బయలు దేరారు. బస్సు స్టేష న్లు, లై ల్వేస్టేషన్లు కిక్కిరెస్పోయాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో లోకసభతో పాటు రాష్ట్ర శాసనసభకు

మిగతా 3లో

